ప్రజాశక్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశ్వేశ్వరనాయుడు

ప్రజాశక్తి- పెదబయలు : ముంచింగి పుట్టు మండలం కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్వస్తి సుస్థ్ నారి పరివార్‌లో భాగంగా జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వర నాయుడు పర్యటించారు. స్థానిక ప్రామిక ఆరోగ్య కేంద్రంలో పరిశీళించారు. వ్యాధుల సీజన్ కాబట్టి సరిపడా మందుల నిల్వలు ఉంచుకోవాలన్నారు. ప్రసావానికి వచ్చిన స్త్రీల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. హాస్పిటల్‌లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. వ్యాధి గ్రస్తులకు మన సేవలపై నమ్మకం ఏర్పడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ సర్పంచ్ ప్రసాద్‌ాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

కంపెనీలకు మన్యం భూములు ధారాదత్తం

- జిఒ13, 51 రద్దు చేయాలి
- హైడ్రో పవర్ ప్రాజెక్టులు వద్దే వద్దు
- సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

అరకులోయ మండలం లోతేరు పంచాయతీలో నినాదాలు చేస్తున్న అప్పలనర్స, నాయకులు, గిరిజనులు

ప్రజాశక్తి-అరకులోయ రూరల్:పోడు భూమి పట్టాలకు ఉన్న ఆంక్షలు హైడ్రో ప్రాజెక్ట్ ఎందుకు లేదని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి జారీ చేసిన 13,51 జిఒ రద్దు చేయవలసిందేనని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స రథసారథి నాయకత్వంలో చేపట్టిన ఆదివాసి అరణ్య గర్జన జీపు యాత్ర గురువారం అరకులోయ మండలం లోతేరు పంచాయతీ తొరడంవలస గ్రామంలో చేరుకుంది. నవయుగ కంపెనీకి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అప్పగించిన తొరడంవలస ఆదివాసుల పోడు భూములను యాత్ర బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభ వద్ద అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అదానీ, నవయుగ కంపెనీలకు వేలాది ఎకరాలు భూములు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఎలా ధారాదత్తం చేస్తారని ప్రశ్నించారు. హైడ్రో ప్రాజెక్టు నిర్మాణంతో తరతరాల నుంచి జీవిస్తున్న ఆదివాసులకు పోడు భూమి పట్టా మంజూరు చేయడానికి ప్రభుత్వం అనేక రకాల ఆంక్షలు విధించిందని, అదేవిధంగా నవయుగ కంపెనీకి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం గిరిజనుల భూములు దారదత్తం చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆంక్షలు సడలించిందని ప్రశ్నించారు. అటవీ హక్కులు చట్టం అమల్లోకి వచ్చి 25 ఏళ్లు గడుస్తున్నా నేటికీ పోడు పట్టా ఆదివాసులకు పంపిణీ చేయకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. లోతేరు పంచాయతీ పరిధి గ్రామాల్లో పోడు భూములకు సాగు చేస్తున్న ఆదివాసులకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే అరకులోయ మండలం, లోతేరు, ఇరగాయి, మన్యం పార్వతిపురం జిల్లా పాచిపెంట మండలం, సతబి, తంగ్లం, గర్జిగుడి, ముట్టకుడు, గొటూరు, పంచాయతీ గ్రామాలకు చెందిన ఇరవై వేలు ఎకరాలు జిరాయితి భూములు, తోటలు పంట పొలాలు, 15 వేల మంది గిరిజనులు జల సమాధి అయ్యే పరిస్థితి ఉందని, ఇలాంటి ప్రాజెక్టులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జివలస గ్రామంలో ఆదివాసీ అరణ్య గర్జన యాత్ర ముగింపు సభను గిరిజనులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆది వాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొద్దు బాలదేవ్,సాగిన ధర్మాన పడాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొర్ర త్రినాథ్, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పోరాట కన్వీనర్ కొర్ర స్వామి, కో కన్వీనర్ ఎస్ రాజు, పేసా కమిటీ కార్యదర్శి కిల్లో రామన్న, ఎ గెన్ను, అరణ్య గర్జన బృందం నేతలు వరహాలు బాబు, సింహాద్రి, భగత్ సింగ్ పడల్, డి బాబురావు, రాంబాబు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్సను పరిశీలిస్తున్న నేతలు

గన్నెల పిహెచ్‌సిని సందర్శించిన సిపిఎం బృందం

అరకులోయ రూరల్: అరకులోయ మండలం గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివాసి అరణ్య గర్జన యాత్ర బృందం సందర్శించి ఆస్పత్రి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గన్నెల పంచాయతీ డప్పుగూడ గ్రామానికి చెందిన ఎస్.శ్రీను పాము కాటుకి గురై పీహెచ్ లో చికిత్స పొందుతున్న వ్యక్తిని సిపిఎం జిల్లా కార్యదర్శి, పి అప్పలనర్స, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి బాలదేవ్, ఎస్ ధర్మాన పడల్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. గన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి వేళల్లో డాక్టర్స్ అందుబాటులో ఉండాలని అప్పలనర్స కోరారు.మలేరియ కేసులు అధికంగా నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆస్పత్రిలో ముగ్గురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు ఉన్నారన్నారు. పీహెచ్ లో పూర్తిస్థాయిలో డాక్టర్స్ సిబ్బంది నియమించి గిరిజనులను మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హైడ్రోపై పోరాటం ఉధృతం

అనంతగిరి:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదాని నవయుగ పెట్టుబడి కంపెనీలతో కుమ్మక్కై 13, 51 జీవోలు జారీ చేసి హైడ్రో పవర్ ప్రాజెక్టు లు నిర్మించేందుకు గిరిజన సాగు భూములు కొల్ల గొట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయని ఆదివాసి గిరిజన సంఘం నేత అప్పలనర్స దుయ్యబట్టారు. అనంతగిరి మండలంలో జాపుజాతా పరటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనంతగిరి మండలంలోని గుమ్మకొట పంచాయతీ పరిధి గుజ్జెలీ, టోకురు పంచాయతీ పరిధి చిట్టంపాడు, పెద్దకోట పంచాయతీ రేగులపాలెం పెద్దకోట, హుకుంపేట మండలం భూర్జ పంచాయితీ పరిధి మజ్జివలస. ప్రాంతాలలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మించేందుకు అధాని నవయుగ కంపెనీలకు ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో భూములను ఇచ్చారర్నారు. వందలాది గ్రామాలు, వేలాది కుటుంబాలు జల సమాధి అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇందుకు నిరసిస్తూ రణభేరి జీపు జాతా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనెల 27వ తేదీన మజ్జివలస గ్రామంలో భారీ బహిరంగ సభకు గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు బాలదేవ్. పడాల్, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

అనంతగిరి మండలం భీమవరంలో ప్రజలను చైతన్యం చేస్తున్న జీపుజాతా బృందం

ఎదుగూ బొదుగూ లేని వరి పంట

ఎదుగుదల లేని వరి పంట

- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-కొయ్యూరు : వరి నాట్లు వేసి నెల రోజులైనా వరి పంట ఎదుగుదల లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లు వేసి సుమారుగా 30 రోజులు గడిచింది. అయతే వరి పంట దుబ్బు చేయడం గాని, ఎదుగుదల గాని లేదు. మండలంలోని మర్రివాడ, గుడ్లపల్లి, దొడ్డవరం, రేవళ్లు ఇలా పలు గ్రామాలలో ఈ పరిస్థితి నెలకొంది. వరి నాట్లు అనంతరం కలుపు తీసి, ఎరువులు వేశామని, అయనా నాట్లు వేసిన దశలోనే పంట ఉందని పలువు రైతులు అంటున్నారు. ఇది ఏదైనా తెగుళు ప్రభావమా అన్న అనుమానం రైతుల్లో కలుగుతోంది. ఈ విషయమై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించి, చీడపీడలకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

పుల్లంగిలో 'ఆది కర్మయోగి అభియాన్'

ప్రజాశక్తి-మారేడుమిల్లి : మండలంలోన పుల్లంగి గ్రామ పంచాయతీ పరిధిలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాలలో రోడ్లు, భవనాలు, పాఠశాల భవనాలు, అంగన్వాడి సెంటర్లు, తాగునీరు వంటి మౌలక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. పుల్లంగి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వీరవల్లి జార్జ్ బాబు అధ్యక్షతన ఆది కర్మయోగి సేవ కేంద్రాలు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాదల సోమిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అభిలాష్, వెటర్నరీ అసిస్టెంట్ చవలం ముత్తయ్య, గొర్లె జ్ఞాన సుందర రత్నరాజు, అద్దరివలస ఆదికర్మ సహయోగి అయిన సాదలరత్నా రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫార్మసిస్టును సన్మానిస్తున్న వైద్యాధికారి, వైద్య సిబ్బంది

సిహెచ్‌సిలో ఫార్మసీ దినోత్సవం

ప్రజాశక్తి-కూనవరం : కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గురువారం ప్రపంచ ఫార్మసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావును వైద్యాధికారులు, వైద్య సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.మహేష్‌బాబు మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మసీ కీలకమైందని, ఆ భాద్యతలు నిర్వర్తించే ఫార్మసీ ఆఫీసర్‌ల సేవలు ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజ, హెడ్ నర్స్ బొజ్జి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది దుర్గమ్మ, రాజమణి, దేవి ప్రసన్న, రమేష్, రవితేజ, అఖిల్, బాపిరాజు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, ఆదివాసీ జెఎసి నాయకులు

పలు సమస్యలపై వినతి

ప్రజాశక్తి-విఆర్.పురం : సమస్యలను పరష్కరించాలని కోరుతూ మండలంలోని ములకనపల్లి సచివాలయ సిబ్బందికి ఆదివాసి జేఏసీ నాయకులు, ములకనపల్లి సర్పంచ్ సవలం మారయ్య ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. సచివాలయ పరిధి గ్రామాల నుండి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని, నకిలీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ సచివాలయ కన్వీనర్ కుర్సం బాబురావు, నూనె శ్రీరాములు, నూనె నాగేశ్వరరావు, ఆసు నారాయణ, నూనె జగదీష్, ఆసు రాము, నూనె పెద్ద ప్రసాదు, నూనె అప్పలరాజు, నూనె చిన్న ప్రసాదు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని విఆర్.పురం బీసీ కాలనీ త్రియేక దేవర్చలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా దైవజనులు యేసు రత్నం ఆధ్వర్యంలో గురువారం చర్చి ఆవరణలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చ పాస్టర్ మాట్లాడుతూ ఇబ్బందులు పడుతున్న వారికి తమ చర్చి తరపున చీరలు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో దేవజనులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చీరలు అందజేస్తున్న దృశ్యం

తొలగిస్తున్న స్థానికులు

ఘాట్ రోడ్డులో విరిగిపడ్డ కొండచరియలు

ప్రజాశక్తి-అనంతగిరి:మండలంలోని ఎడతెరిపి లేకుండా ఏకదాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై కొండ చరియాలు విరిగి పడ్డాయి.లుంగపర్తి పంచాయతీ పరిధి ఎగువపాడు ఘాట్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం కొండ చరియ విరిగిపడింది దీనితో వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. దిగువపట్టే, ఎగువపటి, చీడివలస, ఎగుపాడు తదితర గ్రామాల గిరిజనులు లొంగపర్తి పంచాయతీ కేంద్రం ఆసుపత్రికి వెళ్ల లేని పరిస్థితితో ఇబ్బందులు పడ్డారు. అలాగే ఊటగెడ్డ, చీడివలస నుండి బొంగిజా, వెలగపాడు నుండి ఓనుకొండ, అరకు మెయిన్ రోడ్డు మర్దగుడ కాఫి తోటల నుండి జామగుడ, కమలపురం తదితర మారుమూల గిరిజన గ్రామాల్లో నిర్మించిన మట్టి రోడ్లు కోతకు గురై బురద మయంగా ఏర్పడ్డాయి. దీంతో ఆయా గ్రామాలకు బైక్, ఆటో, అంబులెన్స్ వంటి వాహనాలు తిరిగలేని పరిస్థితితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

రుణ పరిమితి పెంచండి

-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు:వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణ పరిమితి పెంచాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి త్రైమాసికం జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక కుటుంబ ఒక వ్యాపారవేత్త పై సచివాలయం స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న బిజినెస్ కరస్పాండెంట్స్, రైతు సేవా కేంద్ర అధికారులు సమన్వయంతో బ్యాంకింగ్ లావాదేవీలపై అవగాహన కల్పించాలని మరియు కొత్త రుణాల మంజూరు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. సచివాలయం వారీగా రైతులలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాల రుణాల పై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను సూచించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలపై వ్యవసాయ రుణాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పథకాలు క్రింద రుణాలు మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. కాఫీ, మిరియాల రైతులకి రుణ సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ కన్వీనర్, డిప్యూటీ రీజినల్ హెడ్ పి.సన్యాసిరాజా, ఆర్బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ నవీన్, లీడ్ బ్యాంకు మేనేజర్ నాయుడు, నాబార్డ్ డిడి ఎం గౌరీ శంకర్, పిడి మురళి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

తునికాకు సేకరణకు డబ్బులు చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్

ప్రజాశక్తి-చింతూరు

గిరిజన ప్రజానీకం రెండవ పండుగ భావించే తునికాకు సేకరించి దాదాపు ఒక సంవత్సరం గడుస్తున్నా నేటికీ డబ్బులు చెల్లించుకోవడం చాలా దుర్మార్గమని సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పేర్కొన్నారు. గురువారం జరిగిన సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో గిరిజన రైతులకు తునికాకు డబ్బులు ఇవ్వకపోవడం వలన వారు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట సీజన్ కావడంతో ఎరువులు, పురుగు మందులకు డబ్బులు లేక గిరిజన రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నా. అలానే 2012 సంవత్సరం నుండి తునికాకు బోనస్ డబ్బులు నేటికీ చెల్లించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తునికాకు సేకరించిన బోనస్ చెల్లించకపోతే గిరిజన రైతులందరినీ కదిలించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్, మల్లం సుబ్బమ్మ, పోడియం లక్ష్మణ్, ముట్టం రాజయ్య, ఎంపిటిసి వేక రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి మూర్రం రంగమ్మ, మడకం చిన్నయ్య, కారం సుబ్బారావు, కారం నాగేష్, చింత రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుపై సదస్సు

మాట్లాడుతున్న హైదరాబాద్ ఇన్ఫోసిస్ హెచ్‌ఆర్ మేనేజర్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి-చింతూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై జాతీయ సెమినార్ గురువారం నిర్వహించారు. ఇందులో ప్రధాన వక్తగా పాల్గొన్న హైదరాబాద్ ఇన్ఫోసిస్ హెచ్‌ఆర్ మేనేజర్ కుంజ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది సమస్యలను నేర్చుకుని పరిష్కరించే సామర్థ్యమని చెప్పారు. 1956లో జాన్ మేకార్తి ఏ వన్‌ను మొట్టమొదటిసారిగా పరిచయం చేశారని, ఏ వన్ ద్వారా మెడికల్ ఫీల్డ్, టెలి కమ్యూనికేషన్, ఏఐ గేమింగ్ వివిధ రకాలుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చాట్ జిపిటి, గూగుల్ జెమిని, గృహ క్లాడ్‌లను వివరిస్తూ, కృత్రిమ మేధస్సు ద్వారా యంత్రం లేదా పరికరం, అదివున్న వాతావరణాన్ని గ్రహించి, తన లక్ష్యాలను విజయవంతంగా సాధించే అవకాశాన్ని పెంచే చర్యలను తీసుకోగల సామర్థ్యం, విషయాలను నేర్చుకోగలటం, సమస్యలకు పరిష్కారం కనుక్కోవటం వంటి పనులు చేయొచ్చని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సెమినార్ కన్వీనర్ ఎమ్.శేఖర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ద్వారా మానవునికి సౌకర్యవంతమైన జీవితం ఉంటుందన్నారు. కృత్రిమ మేధస్సు ఉపకరణాలైన అలెక్స, సిరి, పరప్లెక్సిటీ వాటి గురించి తెలియజేశారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు జి.వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థుల బలాలు, బలహీనతలను అంచనా వేసి తగిన విధంగా భోధన, అధ్యయన రీతులను పెంపొందిచవచ్చని చెప్పారు. ఏఐ సాంకేతికతను మానవాళి అభ్యుదయానికి వినియోగించుకోవడానికి తగిన వివేకం అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిధి కుంజ కిరణ్ కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు 6 మండలాల్లో విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-రంపచోడవరం

220/33 కెవి రంపచోడవరం సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, అడ్డతీగల, వై.రామవరం, రాజవొమ్మంగి మండలాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గిరిజన మ్యూజియం ముఖద్వారం వద్ద పర్యాటకులు

అరకులోయలో పర్యాటకుల సందడి

ప్రజాశక్తి-అరకులోయ: ప్రముఖ పర్యాటక కేంద్రం మైన అరకులోయలో పర్యాటకుల సందడి నెలకొంది. మొన్నటి వరకు వెలవెల బోయిన పర్యాటక సందర్శిత ప్రాంతాలు ఇప్పుడు కళకళలాడుతుంది. విద్యార్థులకు దసరా సెలవులు ఇవ్వడంతో పర్యాటకులు గత రెండు రోజుల నుంచి తరలి వస్తున్నారు. అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుండడంతో పర్యాటక సందర్శత ప్రాంతాల్లో సందడి నెలకొంది. వర్షాకాలం కావడంతో ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య ఆశించినంతగా రాకపోవడంతో స్థానిక వ్యాపారులు, వాహనాల యాజమానులు వ్యాపారం లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అరకులోయలోని గిరిజన సంస్కృతిక మ్యూజియం, కాఫీ మ్యూజియం, పద్మపురం ఉద్యానవన కేంద్రం, పద్మాపురం చాక్లెట్ ఫ్యాక్టరీలు ఒక్కసారిగా కళకళ లడాయి.

అవగాహన కల్పిస్తున్న ఈగల్ టీం సభ్యులు

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

ప్రజాశక్తి- చింతపల్లి : చింతపల్లి గ్రామంలోని మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం "డ్రగ్స్‌తో అనర్థాలపై ఈగల్ టీం అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా ఈగల్ ఇన్స్పెక్టర్ డి.నాగార్జున మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈగల్ చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్లు ఆపరేషన్ గరుడా (మెడికల్ షాపుల తనిఖీలు), ఆపరేషన్ ఈగల్ (రైలు మార్గంలో అక్రమ రవాణా అరికట్టడం), ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ (స్కూల్, కళాశాలల వద్ద పొగాకు ఉత్పత్తుల విక్రయం అరికట్టడం) గురించి విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ వాడినా, కొనుగోలు చేసినా, రవాణా చేసిన వారిని కఠినంగా శిక్షిస్తారని చెప్పారు. కేసుల్లో నిందితులు ఆస్తులు, కుటుంబ సభ్యుల ఆస్తులూ జప్తు చేసే అవకాశం ఉందని విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు. డ్రగ్స్ లేదా మత్తు పదార్థాలపై టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించకుంటే ఫిర్యాదు

ప్రజాశక్తి -అనంతగిరి

అనంతగిరి మండలంలోని జరుగుతున్న వివిధ అబివృద్ధి పనులలో ప్రోటోకాల్ పాటించని అదికారులపై జిల్లా కలెక్టర్ కు కలిసి లిఖితపూర్వకంగా పిర్యాదు చేస్తానని స్దానిక ఎంపిపి శెట్టి నీలవేణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ఆడవితల్లి బాట పేరిట మంజూరు అవుతున్న రహదారుల శంకుస్థాపనలకు మండల పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వకుండా ప్రోటొకాల్‌ను విస్మరిస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ ప్రాజెక్ట్‌లో భాగంగా జరుగుతున్న రహదారి శంకుస్థాపనల్లో ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వలేదన్నారు. ఎటువంటి పదవుల్లో లేని కూటమి నాయకులు నేరుగా శంకుస్థాపనలకు హాజరవుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులను గౌరవించడంలో అధికారులు వివక్ష చూపడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

ఆడ పిల్లల రక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

- అంగన్వాడీ వర్కర్లు బాధ్యతగా పనిచేయండి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ

ప్రజాశక్తి-పాడేరు : ఆడపిల్లలను రక్షించవలసిన బాధ్యత మన అందరిదీ అని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. గురువారం ఐటీడీఏ కాఫీ హౌస్ లో జరుగుతున్న నవరాత్రి పోషణ మహ 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోషకాహార ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. గర్భిణీ స్త్రీలకు ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీ పూజతో కలిసి శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మహిళా సార్ధకత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు రూపొందించాయన్నారు. ప్రతి మహిళ ఈ పథకాలు ఉపయోగించుకొని ఒక వ్యాపారవేత్తగా ఎదగాలని సూచించారు. మహిళలందరూ తమ ఆరోగ్యం పట్ల మరియు తమకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ప్రత్యేకంగా ఈ జిల్లాలో శిశు మరణాలు, రక్తహీనత ఎక్కువ ఉన్నాయని తెలిసిందని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న బాల సంజీవిని బాల అమృతాన్ని ప్రతి మహిళ తీసుకోవాలన్నారు. ఆడపిల్లలకు చదువు ఎంత ఉపయోగకరమో అని వివరించారు. ప్రతి ఆడపిల్ల చదువుకొని తన సొంత కాలి మీద నిలబడాలని సూచించారు. చదువుకుంటే సమాజంలో వచ్చే ప్రతి సమస్య ఎదుర్కొనే శక్తి వస్తుందని తెలియజేశారు. డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో సబ్జెక్టు గురించే కాకుండా సామాజిక బాధ్యతలు కూడా పిల్లల నేర్పించాలని సూచించారు. స్త్రీ శక్తి లో మిగిలే డబ్బులు మహిళలు తమ పిల్లలు చదువుకోటానికి ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ఉద్యోగాల పేరిట సైబర్ క్రైమ్ లో చాలామంది మోసపోతున్నారని తెలియజేశారు. సీడ్ ఆర్గనైజేషన్ తస్మాత్ జాగ్రత్త అనే గోడ పత్రికను ఆవిష్కరించారు.

అనంతరం మీడియా కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా హెడ్ క్వార్టర్ పాడేరులో చాలా ఉపయోగకరమైన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలకు ఉన్న హక్కులు మరియు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పై లీగల్ అవేర్నె, ప్రభుత్వ తోడ్పాటు పై రివ్యూ జరిగిందన్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత పగడ్బందీగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ పలు అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి అందుబాటులోకి తీసుకుని వచ్చామని తెలియజేశారు. మహిళలు పనిచేసే స్థాయిలో సమస్యలు ఏర్పడితే ఇంటర్నల్ సెంట్రల్ కమిటీ, లోకల్ సెంట్రల్ కమిటీ ఫిర్యాదు చేయొచ్చు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ, హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్, పి డి ఐ సి డి ఎస్ పడాలి ఝాన్సీరామ్, డిఆర్డిఏ పిడి వి.మురళి పాల్గొన్నారు.

కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సిఐటియు నేత చిన్నయ్యపడాల్

ప్రజాశక్తి-చింతపల్లి: కాఫీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చింతపల్లిలో అన్ని డివిజన్ల కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ గత సంవత్సరం ఏపీఎఫ్‌డీసీ యాజమాన్యం, కాఫీ కార్మిక సంఘం మధ్య చర్చలలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నివాస గృహాల మరమ్మతులు తప్ప మరే సమస్య పరిష్కారం కాలేదని ఆయన విమర్శించారు. సంస్థ అభివృద్ధి పేరుతో కార్మికుల కూలి రేట్లు పెంచకుండా వదిలేశారని, క్షేత్రస్థాయి ప్లాంటేషన్ కాండక్టర్ల నియామకానికి ఇచ్చిన హామీ కూడా నేటికి అమలు కాలేదని అన్నారు. కూలీల ప్రధాన డిమాండ్లలో కాఫీ పండ్ల సేకరణకు ముందుగానే రోజువారీ కూలి రేట్లు పెంచడం, 26 పని దినాలు కల్పించడం, వారాంతపు పేమెంట్లు ఇవ్వడం, హెల్పర్లకు కనీస వేతనాలు అమలు చేయడం, గుర్తింపు కార్డులు జారీ, గ్రూపు ఇన్సూరెన్స్ అమలు, తోటల్లో ప్రమాదాలు జరిగితే యాజమాన్యం వైద్య ఖర్చులు భరించడం వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో వెంకటేష్, గిరి, నాగేశ్వరరావు, నగేష్, బాబురావు, కన్నాద్ తదితరులు పాల్గొన్నారు.

27న వైద్య శిబిరం

ప్రజాశక్తి- చింతపల్లి: మండలంలోని లమ్మసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఈనెల 27వ తేదీ శనివారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం జరగనుందని సంతాన సాఫల్య కేంద్రం వైద్యాధికారులు యాళ్ల ధీరజ్, పైల రాణి రోజా వెల్లడించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ, ఉచిత కన్సల్టేషన్, స్కానింగ్, కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్, ఐయుఐ చికిత్స పూర్తిగా ఉచితం అన్నారు. ఐవిఎఫ్ చికిత్సపై 50శాతం రాయితీతో సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని వైద్యులు కోరారు.

ఎటిపి ఆపరేటర్ జీతాలు పెంచాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎటిపిలో పనిచేస్తున్న ఆపరేటర్ జీతాలు పెంచాలని కోరుతూ ఎపిఇపిడిసిఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ చంద్రకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇపిడిసిఎల్ పరిధిలోని 5 జిల్లాల్లో గల ఎనీటైమ్ పేమెంట్ మెషిన్ వసూళ్ల సేవా సెంటర్లలో సుమారు 80 మంది సిబ్బంది 2007 సంవత్సరం నుండి నేటి వరకు అరకొర జీతాలతో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి నెలకు రూ.7000 మాత్రమే చెల్లిస్తున్నారని, అది కూడా రెండు నెలలకు ఒకసారి ఇస్తున్నారని వివరించారు. వీరికి ఇఎస్‌ఐ, పిఎఫ్ సకాలంలో కట్టడంలేదని తెలిపారు.

నేరాలు ఘోరాలు

పాముకాటుతో బాలుడు మృతి

మృతిచెందిన రంజిత్‌కుమార్

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలోని కుమడ పంచాయతీ చీపురుగొంది గ్రామానికి చెందిన కొర్ర జగబందు, చంద్రకళ దంపతుల కుమారుడు కొర్ర రంజిత్ కుమార్(7) పాముతో మృతి చెందాడు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న విద్యార్థి బుధవారం రాత్రి తమ తల్లిదండ్రులతో పూరి గుడిసెలో నిద్రలో ఉన్న సమయంలో పాము కాటు వేయడంతో ఆసస్థతకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువైన మోహన్ రావు పాత్రికేయులకు గురువారం తెలిపారు. కుమారుడు అకాల మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న ఎపిఒ

మొక్కల పంపిణీ

ప్రజాశక్తి-ముంచంగిపుట్టు: ఈనెల 7న ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన " మొక్కల పంపిణీ పై విచారణ చేపట్టాలని పేరుతో వచ్చిన వార్తకు ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఉన్నత అధికారులు స్పందించారు. గతంలో నాసిరకమైన మూడు అంగుళాల మొక్కల పంపిణీ చేసిన వాటిని తొలగిస్తూ నాణ్యమైన పొడవాటి మొక్కలను ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపీవో వెంకటేశ్వర్లు గురువారం ధారేల పంచాయతీ పరిధిలోని కుమ్మరి పుట్టు, రంగేళిసింగి, డోక్రి పుట్టు, పెద్ద పేట, దారెల, పేట మాలి పుటు గ్రామాల ఆదివాసి గిరిజన రైతులకు మొక్కల పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు గతంలో అందించిన సిల్వర్క మొక్కలు నాసిరకం తో పాటు చిన్న మొక్కలు అందించారని, పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి మొక్కలన్నింటిని తిరిగి పంపించామన్నారు. పెద్దగా ఎదిగిన నాణ్యమైన మొక్కలను పంపిణీ చేసామని తెలిపారు. ఆదివాసి గిరిజన మండల అద్యక్షుడు ఎంఎం శ్రీను మాట్లాడుతూ, మేలైన మొక్కలు అందజేయడం పట్ల సంతోష వ్యక్తం పరిచారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేపడుతున్న దొన్నుదొర

ప్రజాశక్తి -అనంతగిరి: మండలంలోని మారు మూల పెద్దకోట పంచాయతీ పరిధి పెదకొట నుండి జాలడ వరకు జరుగు రోడ్డు పనులకు ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియారి.దొన్నుదొర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దకోట నుండి జాలడ వరకు రోడ్డు నిర్మించేందుకు గాను రూ. 9 కోట్ల 55 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అనంతరం జీనవాడు పంచాయతీ పరిధి పలు గ్రామాల్లో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో. సర్పంచ్ అప్పారావు, దేముడు, సుబ్బారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఒప్పంద పత్రాలతో సంస్థల ప్రతినిధులు

ఎపిఇపిడిసిఎల్‌తో ఫ్లూయెంట్‌గ్రిడ్, సిసిఎఫ్ ఎంఒయు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విద్యుత్ రంగంలో ఆధునీకరణ, ఎనర్జీ ట్రాన్సిషన్ వేగవంతం దిశగా ఎపిఇపిడిసిఎల్ అడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ కింద ఫ్లూయెంట్‌గ్రిడ్, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంస్థలు ఎపిఇపిడిసిఎల్‌తో గురువారం అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ ఎలక్ట్రాన్ వైబ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టనుంది. ఇందులో ఇపిడిసిఎల్ ముఖ్య భాగస్వామిగా వ్యవహరించనుంది. విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్ ఆధునీకరణ, డీకార్బనైజేషన్ లక్ష్యంగా కొత్త స్టార్టప్‌లను గుర్తించడం, ప్రోత్సహించడం చేపడుతుంది. సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో ఏర్పాటు చేయనున్న స్మార్ట్ గ్రిడ్ ల్యాబ్‌లో సూక్ష్మ ఆధారిత పరిష్కారాలను పరీక్షించి, మెరుగులు దిద్దుతుంది. యూనిజా గ్రయిల్ వంటి అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల సహాయంతో నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సంయుక్త పరిశోధన పత్రాల ప్రచురణకు తోడ్పడుతుంది. అదేవిధంగా విశాఖపట్నం ఎనర్జీ సమ్మిట్ వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లను నిర్వహిస్తూ, పరిశ్రమల అధినేతలు, స్టార్టప్‌లు, నిపుణుల ప్యానెల్ చర్చలు, ఉద్యోగ, నైపుణ్య మేళాలు ఏర్పాటు చేస్తుంది. ఫ్లూయెంట్‌గ్రిడ్ ఎంఒయులో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లో స్మార్ట్ గ్రిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా స్థాపించనుంది. కృత్రిమ మేధస్సు ఆధారిత యాక్టిలిజెన్స్ గ్రిడ్ మోడరనైజషన్ ప్లాట్‌ఫామ్‌ను వినియోగించి అంచనాలు, ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరు నిర్వహణ, డిస్ట్రిబ్యూటెడ్ ఎనర్జీ రిసోర్స్ మేనేజ్మెంట్, రియల్‌టైమ్ డేటా యాక్సెస్‌కు ఎఐ అసిస్టెంట్ వంటి వినూత్న పరిష్కారాలను ప్రదర్శిస్తుంది. విపత్తు నిర్వహణలో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల గుర్తింపు, వాటికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను పటిష్టపరిచేందుకు సూచనలు అందిస్తుంది. ఈ సందర్భంగా ఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృధ్వీతేజ్ ఇమ్మడి మాట్లాడుతూ ఈ భాగస్వామ్య ఒప్పందాలు ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో, ఎనర్జీ ట్రాన్సిషన్‌లో జాతీయ స్థాయిలో ప్రముఖ పాత్ర పోషించేందుకు తోడ్పడతాయని తెలిపారు.

స్వస్థ్ నారీ వైద్య శిబిరం

ప్రజాశక్తి - విఆర్.పురం : మండలంలోని పోచవరం పంచాయతీ పరిధిలో 'స్వస్థ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ నిరంజన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 66 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు నిరంజన్ కుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపూర్వమని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, హీవి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల బడ్డీల తొలగింపు దారుణం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో పేదల బడ్డీల తొలగింపు చర్యలను ఖండిస్తూ జివిఎంసి కమిషనర్‌కు ఉత్తరాంధ్ర అధ్యయన వేదిక తరుపున వేదిక వ్యవస్థాపక కన్వీనర్, యుపిఎస్‌సి మాజీ ఛైర్మన్ ప్రొఫెసర్ కెఎస్.చలం లేఖ రాశారు. ఆ వివరాలను గురువారం మీడియాకు వివరించారు. పేదలకు చెందిన బడ్డీల తొలగించడం పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమానికి వ్యతిరేకమని పేర్కొన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి

విశాఖ కలెక్టరేట్ : బడ్డీలను తొలగిస్తూ వేలాదిమంది వీధి విక్రయదారుల జీవనోపాధిని ధ్వంసం చేసిన ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలని ఐఎఫ్‌టియు విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యాన గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్టదా ?

- ఎయు డిస్పెన్సరీలో వైద్యులు, సౌకర్యాలు కరువు
- తీవ్ర అస్వస్థతతో బిఎడ్ స్టూడెంట్ మృతి
- వర్సిటీ అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేకపోవడంతోనేనంటున్న విద్యార్థులు
- విసి రాజీనామా చేయాలని డిమాండ్

కనీస సదుపాయాలు కరువైన ఎయు హెల్త్ సెంటర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలుగాంచి, శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న ఆంధ్రా యూనివర్సిటీలో నేడు విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా కరువైంది. ఎయు డిస్పెన్సరీలో చాలా కాలంగా వైద్యులు, కనీస సదుపాయాలు లేకున్నా ప్రభుత్వం, ఎయు యాజమాన్యం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో విద్యార్థులు ఆరోగ్య సమస్యలతో నిత్యం సతమతమవుతున్నారు. గురువారం ఓ విద్యార్థి తీవ్ర అస్వస్థతకు గురై సకాలంలో వైద్యం అందక మృతిచెందిన ఘటన వర్సిటీ అధికారుల నిర్లక్ష్యాన్ని పట్టిచూపింది.

ఎయులో బిఎడ్ రెండో సంవత్సరం చదువుతున్న విజయమూరి వెంకట సాయి మణికంఠ (25) గురువారం ఉదయం శాతవాహన హాస్టల్‌లో తీవ్ర అస్వస్థతకు గురై బాత్రూంలో కుప్పకూలిపోయాడు. తోటి విద్యార్థులు స్పందించి వర్సిటీ అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అది రాగానే ఎక్కించారు. 'ఆ సమయంలో వెంకట సాయి మణికంఠ తనకు ఊపిరి అందడం లేదని చెప్పాడు. అంబులెన్స్‌లో చూస్తే ఆక్సిజన్ లేదు' అని ఎయు విద్యార్థులు చెబుతున్నారు. తీరా ఎయు డిస్పెన్సరీకి తీసుకెళ్లగా అక్కడా కనీస సౌకర్యాలు కరువయ్యాయి. తుదకు కెజిహెచ్‌కు ఆ విద్యార్థిని తరలించారు. ఇలా వైద్యం అందించడంలో జరిగిన జాప్యం వల్ల కెజిహెచ్‌కు తరలించేసరికే అతడు చనిపోయాడు.

వెంకటసాయి మణికంఠకు నివాళి అర్పిస్తూ కొవ్వొత్తులు వెలిగిస్తున్న విద్యార్థులు

ప్రస్తుత డిస్పెన్సరీ పరిస్థితేంటి ?

ఎయు డిస్పెన్సరీలో ఒకే ఒక వైద్యుడు కొన్నేళ్ల క్రితం వరకూ వైద్య సేవలు అందించాడు. అతడు మూడేళ్ల క్రితం రిటైర్ అయ్యాడు. అతడి సర్వీసును పొడిగించి అధికారులు కొనసాగిస్తున్నారు. అతడూ కొద్దికాలంగా ఈ డిస్పెన్సరీకి రావడం మానేసినట్టు తెలుస్తోంది. ఈ డిస్పెన్సరీలో సాధారణ రోగాలకు కూడా మందులు అందుబాటులో ఉండటం లేదని విద్యార్థులు చెబుతున్నారు. అత్యవసర వైద్య సదుపాయం కోసం ఎవరైనా వస్తే వారిని కెజిహెచ్‌కు ఇక్కడి సిబ్బంది రిఫర్ చేస్తున్నారు. ఈ విషయమై విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు అందించినప్పటికీ స్పందన కరువైంది. ఎయు యాజమాన్యం నిర్లక్ష్యం ఫలితంగా గురువారం ఓ నిండు ప్రాణం బలైంది.

విసి నిలదీత

తమ సహచరుడు మృతిచెందడంతో ఎయు విద్యార్థులు గురువారం ఆగ్రహించారు. వర్సిటీ గేటు ఎదుట ఉదయం నుంచి రాత్రి వరకూ ఆందోళన కొనసాగించారు. విసి ఛాంబర్‌లోకి దూసుకెళ్లారు. రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విసి రాజశేఖర్ వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి, ఒకటి రెండు రోజుల్లో ఇంటర్వ్యూ ద్వారా నూతన డాక్టర్‌ను నియమిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. వైద్యం అందక మృతిచెందిన సాయి మణికంఠకు నివాళి అర్పిస్తూ పలువురు విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించారు. ఆ విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అల్లూరి విజ్ఞాన కేంద్రంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ప్రతినెలా జరిగే మెడికల్ క్యాంపులో భాగంగా గురువారమూ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రం మెడికల్ విభాగం ఆర్గనైజర్ చంద్రమౌళి మాట్లాడుతూ నేడు దీర్ఘకాల వ్యాధులు విపరీతంగా ప్రబలుతున్నాయని, ముఖ్యంగా కేన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం వంటివి సర్వ సాధారణమయ్యాయని అన్నారు. ఈ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమన్నారు.

అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం మెడికల్ విభాగం ప్రతినెలా మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ అందించే సేవలను వివరించారు. దీంతోపాటు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకూ సీనియర్ డాక్టర్ శ్రీనివాస్‌చే ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ వైద్యులు లక్ష్మీ, జయ, ఆర్గనైజర్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

జిఎస్‌టి సంస్కరణలపై అవగాహన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిఎస్‌టి సంస్కరణలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, మారిన ధరలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సూచించారు. గురువారం డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులతో కలెక్టరేట్ విసి హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతు బజార్లు, రేషన్ దుకాణాలు, ఆర్టీసీ, ఆర్టీవో, ఎపిఇపిడిసిఎల్, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల పరిధిలో చేపడుతున్న చర్యలపై సమీక్షించారు.

ఇసి వైఖరిపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దొంగ ఓట్లు తొలగించడంలో ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు అన్యాయంగా ఉందని, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, తన విధానాన్ని మార్చుకోవాలని కాంగ్రెస్ విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కెవి.సూర్యనారాయణ అన్నారు. ఇసి తీరుపై జివిఎంసి 29, 30, 36, 37 వార్డుల్లో గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

వాక్‌థాన్‌లో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది

సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యాన విజిలెన్స్ వాక్‌థాన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (విశాఖపట్నం) ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యాన గురువారం విజిలెన్స్ అవేర్‌నెస్ వాక్‌థాన్ నిర్వహించారు. స్వచ్ఛోత్సవ్ 2025లో భాగంగా ఆర్‌కె.బీచ్ వద్ద సముద్రతీర శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ ప్రధాన అధికారి ఎవి.రమణ మూర్తి మాట్లాడుతూ జాగ్రత్త, శుభ్రత సమాజ సమగ్ర అభివృద్ధికి తప్పనిసరని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జోనల్ పునర్వ్యవస్థీకరణపై సమీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని ప్రస్తుత జోన్ల పునర్వ్యవస్థీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో జివిఎంసి విభాగాధిపతులతో జోనల్ పునర్వ్యవస్థీకరణ కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 8 జోన్లను 10 జోన్లుగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఆ వివరాలను ఆయన వివరించారు. నూతనంగా ఏర్పడిన జోన్లకు కావలసిన కార్యాలయాలకు అవసరమయ్యే ప్రతిపాదనలు సిద్ధం చేయడంతో పాటు అందుకు తగిన అధికారులను, సిబ్బందిని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెడదాం

- సాంకేతికత సాయంతో ముందుకెళ్లండి : ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇటు పర్యాటకంగా, అటు ఆర్థికంగా దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతున్న విశాఖ మహా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ సులభమైన పద్ధతుల ద్వారా సాగాలని, ప్రజల రాకపోకలు, ప్రయాణాలు ప్రశాంత వాతావరణంలో ఉండాలని, దీనికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన పరిష్కారం కనుగొనాల్సి ఉందని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించినట్లయితే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, నిర్వహణ కూడా సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ, నిబంధనల ఉల్లంఘన, అపరాధ రుసుం విధింపు, వసూళ్లు, ప్రజల పరివర్తన తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జివిఎంసి అధికారులు, వివిధ సాంకేతిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై ఆయన అభిప్రాయాలను వెల్లడించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీలు పలు అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడిస్తూ, సూచనలు అందజేశారు.

ఈ క్రమంలో బృహస్పతి, అవిరోస్, ఆర్కడిస్, నయన్ సాంకేతిక సంస్థల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు చేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఇండోర్, లక్నో, ఢిల్లీ ఇతర నగరాల్లో అవలంబిస్తున్న సాంకేతిక విధానాల గురించి తెలియజేశారు. సాంకేతిక సహాయంతో ఏ విధంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వచ్చునన్నది తెలియజేశారు. నగరంలో ఎయిర్ పోర్టు రోడ్డు, ఆర్‌కె బీచ్, బిర్లా జంక్షన్, పంజాబీ హోటల్, ఆర్ అండ్ బి జంక్షన్లలో సేకరించిన నమూనాలను ప్రదర్శించారు.

అక్టోబర్ చివరి నాటికి టెండర్ల ప్రక్రియ

అక్టోబర్ తొలి వారంలో జివిఎంసి నుంచి ఆర్‌ఎఫ్‌పి.(రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) సిద్ధం చేయాలని, వాటిని సాంకేతిక సంస్థలకు పంపించాలని ఎంపీ శ్రీభరత్ సూచించారు. ఆ నెల చివరి నాటికి టెండర్లను పిలవాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.